4/12/26, 6:22 PM IMG_3582.HEIC

# ముక్తకాలు

శ్రీ మాదిరాజు రంగారావు

కాలం గుర్రిక్కిది సూర్యచంద్రులిఁటన్నా
పహూజం కుంటేది రోజా పరుగిడినా.
ఎవడు దారి చూపిస్తే వాడే ఆప్తుడు
ఎవడు ఊతనిస్తే వాడే బంధువు.

అహం రగిలి మండి భస్మమై
కన్నీటితో పరిషిక్తమై,
రానీ పచ్చని మొక్క మనసులో
అదే అందమైన సృజనసమయం.

నడుస్తూన్నని సంవత్సరాలు
ముట్టించిన వత్తులు.
దప్పికగొన్న చూపులతో
ఆకలిగొన్న ఆశలతో.

నీటి ఉరవడికి కొట్టుకుపోతూ
మళ్లీ ఏటికెదురులోనే నివాసం,
మృత్యుభూమి అంచుల్లో ప్రాకుతూ
జీవనగతిలో సంధికై యత్నం.

నెత్తురి ఎరుపే ఏమనిషిని చరికినా
శత్రుత్వం అప్పుడే అజాతశత్రువుకూ,
అగ్ని ఒకటే ఏవస్తువు మండినా
మనస్తత్వ మొకటే కాలం వేరైనా

పూవులో గంధం కోరతావు
నవ్వులో పూలు ఊహిస్తావు



https://drive.google.com/drive/folders/1yTV5CKrMlay7JE9kyFen1m9YvfY5tvYB 1/1

# హారతి

పూవులో తేనే ఉంటుంది సుమా!
నవ్వులో విషమూ ఉంటుంది జాగ్రత్త!

స్వీకరించు వేదన కానుకగా
సమర్పించు ఆనందం ప్రీతిగా
వినిపించు సంగీతం మధురంగా
గ్రహించు ప్రళయం హృదయంలో.

నీటి జాలు జ్ఞాపకం తెస్తుంది
బ్రతుకులోని ఆర్ద్రత నెప్పుడో,
పర్వతపంక్తి మరువనీయదు
బ్రతుకులోని కాఠిన్యత నెప్పుడూ.

పురాతన శిథిలం పంపుతుంది
తొంగితొంగి చూస్తుంది గతం.
సందులలో ఉద్గమించిన మొక్కలు
నిదురలో నవ్వునలె ఉన్నవి.

ఎక్కడో ఎగిరింది పక్షి
భయానికో సరదాకో గాని,
మళ్లి తిరిగిన రెక్కల చప్పుడుతో
నిదుర లేపుకపోయేను తనతో.

మన నవ్వులోనే ఉంది ఏడుపెంతో
అందుకే ఏడ్వనక్కరలేదు మనం,
నేనెవరిని చూస్తున్నానో తెలీదు
నాకందరూ కన్పించే దర్పణంలో.

నీవేమి చేస్తావు నాకు మేలు
హరి భగవంతుడా! చెప్పు.
నేనెంత పనికిమాలినవాడినో తెలుసు
అందుకే నీగురించి మాట్లాడ వనలు.